# సమర్థుడు

## మురళీధర్

నాకు పోలీసోడన్నా, మా నాన్నన్నా భయం! చెప్పొద్దూ మహాచెడ్డభయం. ఇది, అంటే యీ జబ్బు ఎప్పుడు పుట్టిందో చెప్పటం కష్టం. నాకుతెలిసినప్పటినుంచి నాకు యీ జబ్బు ఉందని నా నమ్మకం

ఇది అసలు జబ్బు అవునో కాదో తెలుసుకోవటం మరో కృషని. అంటే యిటువంటి "ఫోబియా" "మానియా" "కాంప్లెక్స్"లని ప్రత్యేకంగా పరిశీలించి, శ్రద్ధగా పరిశోధించి, ఓ డాక్టరేట్ పట్టా పడివాళ్ళా పుచ్చుకుని, ఊరూరా తిరిగి దప్పు వాయించి, లేని రోగాలు కల్పించి, ఉన్నవాట్లను పెంచి, వాట్లను తగ్గిస్తామని దబాయించే "యిష్టులు" ఉన్నారు. వాళ్ళని సైకియాట్రిష్టులను, సైకాలజిష్టులను అంటారు! అదో వృత్తిలెండి!

నాతో బాటు పెద్దబాలశిక్ష, సుమతీ శతకం, ఎక్కాల పుస్తకం చదివి నాతోబాటు వెధవలయ్యే చదివి, ఫస్టుక్లాసు తెచ్చుకుని అందరికన్నా పది రూపాయలు ఎక్కువ తెచ్చుకుని ప్రయోజకులమనిపించుకునేవాళ్ళు మరికొందరున్నారు అప్పట్లో. వాళ్ళల్లో రంగారావుకు మహా తలబొగరుగా ఉండేది. తను ఇంగ్లీషుబాగా రాస్తాను గదా అని, షర్మి సుబ్బావధానికి తెలుగులో తను గొప్ప పండితుడని చచ్చేటంత అహంకారం. దానికి కారణం వాళ్ళ నాన్న రామావధాని "ఉభయ భాషాప్రవీణ" పరీక్ష ప్యాసై, తెలుగు పండితుడనిపించుకోవడమే కాకుండా, అష్టావధానం, శతావధానం చేసి కావలసినన్ని కంఠపాఠాలూ, వార్కి కాదు [illegible] వాళ్ళతాత వెంకటావధానికి అగ్రహారం గట్రా ఉండేదటకూడాను. వాడు నన్ను సాగదీసి

"ఓరేయ్, యిన్ని కూతలు కూస్తావు. నీకు వ్యాకరణం వచ్చా అంట! "శ [illegible] చువర్ణము..." వ్యాకరణ సూత్రం వప్పా! ముక్కంటి—ఏం సమాసం! ఇంక ఏపంతా [illegible] నీకేంవచ్చు?" ఇట్లా అంటూ అంటూనే సుబ్బావధాని మరో ఉభయభాషా ప్రవీణ పరీక్ష ప్యాసై ఓ తాలూకా హైస్కూల్లో మళ్ళీ తెలుగు పండితుడై ఉరుకున్నాడు ఇప్పుడు [illegible] రించి, "ఏరా సుబ్బావధాని ముక్కంటి, ఏం సమాసం అంటావురా!" అంటే "ఏం సమాసం అయితేనేం లెద్దూ. ఓ పదిరూపాయలుంటే యిట్లా పారేయ్" అంటాడు.

ఇరకా—రంగారావు ఒక [illegible] ఆరొందల గుమస్తా సైన్యంలో ఓ [illegible]. నేను డ్రాఫ్టురాస్తే మా ఆఫీసరు, కామా, ఫులిస్టాపూ మార్చకుండా సంతకం పెట్టేస్తాడు. తెలివితేటలు మనవి. సంతకాలు పేరూ, ప్రమోషనూ వాళ్ళవీ. ఆఫ్‌కోర్స్, "రంగారావ్ నువ్వు చాలా పైకి రావలసిన వాడవోయ్, కొంచెం పుల్, పుష్ గనక ఉంటే" అని అంటూనే ఉంటారు. ఇంతకీ నువ్వెట్లా అఘోరిస్తున్నట్లు! అంటాడు.

ఇటువంటి మెరుపుల్లాంటి మిత్రులు ఒక శ్లోకమందినాతో చదువుకున్నవాళ్ళు వెర్రివెధవల్లాగ ఊళ్ళవెంట చిల్లరగుమాస్తా ఉద్యోగాలు చేసుకుంటూ తిరుగుతున్నారు. వాళ్ళల్లో ప్రతివాడూ ప్రతిరోజూ కాఫీకి డబ్బులున్నా లేకపోయినా న్యూస్‌పేపర్ కొని అంతర్జాతీయ రాజకీయాల దగ్గరనుంచీ స్థానిక శాసనసభ్యుడి కీచులాటదాకా ప్రతి విషయాన్ని సిగరెట్ దమ్ముతో పీల్చి వదిలేస్తాడే. ప్రతి

వాళ్లూ "ఏం చేస్తాం ఇలాంటివెధవల్ని అంతా ఇట్లా అయిపోతే దేశం ఏం గాను" అంటూ మొత్తుకునేవాడే.

కాని నా కథ ప్రాణానికి వీళ్ళిద్దరూ చాలు గనుక మిగతా వాళ్ళ కథాగ్రణీల్ని మరో కథ కోసం వదిలేస్తున్నాను.

వీళ్ళల్లో ఏ ఒక్కడికి ఉన్న తెలివి తేటల్లోనూ సహస్రాంశము నాకు లేదని నాకు గట్టిగా తెలుసు. నేనట్టి వెర్రి వెధవనని. నెత్తిన కాపీ పెడితే అది లాక్కుని పొమ్మంటారు గాని, నన్నెవరూ కానరని మా తాతయ్య చెప్తూ ఉండేవాడు. మా నాయనమ్మ కూడా "మన రాముడు మహామేధకుడున్మీ" అంటూ ఉండేది.

మా అన్నయ్య చాలా తెలివిగలవాడు గనుక "లా" చదవమని మద్రాసు పంపించాడు నాన్న అన్నయ్యని. అప్పట్లో మా అన్నయ్య పెద్ద లాయరై పోయి రెండు చేతులతో సంపాదించి మోతీలాల్ నెహ్రూలాగ, సర్ తేజ్ బహాదూర్ సప్రూలాగ, అల్లాడిలాగ చాలా పెద్దవాడై, హైకోర్టు జడ్జి అయినా అయిపోతాడనుకునేవాడు మా నాన్న. అందుకే నన్ను "నువ్వు ఉత్త వెధవ్వి, అట్టే మాట్లాడితే అంట వెధవ్వి. నీ బతుకు నువ్వు బతకదూ," అని ఆశీర్వదించేవాడు.

మా అన్నయ్య బి. ఎల్. ప్యాసై ప్రాక్టీసు పెట్టి, కోర్టు అర్ధంకాక, కోర్టులో గుమాస్తాగా చేరి ఊరుకున్నాడు.

నేను బియ్యేప్యాస్ కాకముందే షార్ట్‌హాండ్, టైప్ పరీక్షలు ప్యాస్ అయ్యాను. అందువల్ల నాకు ఉద్యోగం దొరకటం ఏమంత కష్టం కాలేదు. నేషనల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో టైపిస్ట్‌గా చేరాను. చేరేటప్పుడే ఆ కంపెనీలో పార్ట్‌నర్ గంగాధరరావు చెప్పాడు అక్కడ ఎంత పని ఐతే అంత పని, ఏం పని చెబితే అది చెయ్యవలసి ఉంటుందని. "అట్లు తోమటంతో సహా ఏ పనైనా చేయగలను సర్, అంటూ మనసులోని ఆ అర్థం వచ్చేలాగ చేతులు జోడించి నమస్కరించాను." బుద్ధిమంతుడు, భయస్థుడు, పనిచేస్తాడు అని పక్కనున్న మరో పార్ట్‌నర్ రెడ్డితో అన్నాడు ఆయన.

ఆరు నెలలు తిరక్కముందే నా జీతమూ, పనీ మారిపోయాయి. ఆ రోజు నాకు బాగా జ్ఞాపకం. "నువ్వు రేపట్నుంచీ ఈ పని మానెయ్యాలోయ్" అన్నాడు "నే...నే...నేను ఏం చేశాను సర్. మా... మా... మీరు దయచూడకపోతే చచ్చిపోతాను సర్. పెళ్ళయినవాణ్ణి సర్... ఇక ముందర పుట్టబోయే పిల్లలు మాడిపోతారు మీరు సర్...చాలా గొప్పవారు సర్..." అన్నాను సొమ్మసిల్లిపోతూ.

గంగాధరరావుగారు గుప్పున సిగరెట్ పొగ వదులుతూ ఫక్కున నవ్వారు. ఎంత దయ నిజంగా గంగాధరరావుగారికి? అదృష్టం నడచి రావటం అంటే యిదే కాబోలు?

"చూడు రామారావ్ నువ్వు చాలా నమ్మకస్తుడివోయ్"

"ఏదో మీ దయ సర్"

"నీ అంత చదువుకున్నవాడు యింత యిదిగా ఉన్నవాడిని ఎక్కడా చూడలేదోయ్".

"ఏమిటో సర్"

"మరి యింత భయస్థుడివైతే, మీ ఆవిడ నిన్ను చెవులుచ్చుకొని ఆడించదూ?"

"లేదు సర్"

"ఏం?"

"ఇంకెవరన్నా అంత భయం లేదు సర్! నాకు మా నాన్నన్నా, పోలీసాడన్నా భయం సర్!"

"అది సరేలే, ఇవాళనుంచీ ఇన్‌కమ్‌టాక్స్ లెక్కలు నువ్వుచూడు. తెలిసిందా"

"అంతకన్నానా సర్"

అసలు నాకు భయం ఉందన్న విషయం ఎవరన్నా జ్ఞాపకం చేస్తేనేగాని నిజానికి కాస్తో కూస్తో భయమే.

అందుకనే మా ఆవిడ వెంకటసుబ్బమ్మ అంటూ ఉంటుంది "మీరంటే నాకు మహా యిష్టం, ఆ మాలక్ష్మి మొగుడిలా కాకుండా మీరు ఎంచక్కా మాట వింటారుగా అని. మాట వినకపోతే ఏమవుతుందోనని చూడలా ఎప్పుడూ,

అటువంటి తెలివి తక్కువ పని నేనెప్పుడూ చెయ్యలేదండోయ్.

మూడేళ్ళలో నా జీవితంలోనూ గుర్తుపట్ట లేనంత మార్పువచ్చింది. జీతం మూడురెట్లు పెరిగింది జీవితంలో కావలసినవన్నీ హంగులూ వచ్చాయి. హోదా పెరిగింది, డబ్బు పెరగటంతో మా ఆవిడకి నా మీద గౌరవమూ పెరిగింది.

ఆ మధ్య అన్నయ్య ఏదో పని మీద యీ ఊరు వచ్చారు.

"ఏరా నీపనే బాగున్నట్టుందే? సోఫాసెట్టు, రేడియో, గ్యాస్‌కుక్కరూ...నీ పని దివ్యంగా ఉంది. దాని మెడలో వస్తువులు కూడా చేయించి పెట్టున్నావ్..."

"ఏదో అన్నాయ్, రోజులు వెళ్ళిపోతున్నాయ్"

"అట్లా అనుకుంటావేమిటిరా? పిల్లజమీందారు లాగ ఉన్నావు నీకేం? మేమే ధూపదీపాలు లేకుండా ఏడుస్తున్నాం?"

"మీకు ప్రమోషన్లూ అవీ ఉండవూ? కోర్టులో పైసంపాదన ఏమీ ఉండదా ఏమిటి?"

"నాకూ వాళ్ళ కేవడదు అంతా చెవలాయి వెధవలు, ఓ అంటే ఢం రాని వాళ్ళంతాను, వాళ్ళు చెప్పిన మాట మరో నాలుగు పుత్రాలు వేసినా వినేదిలేదు."

"కోపీ వింటే పోయిందిగా"

"నీ కోటి వెన్నెముకలేని వెర్రి వెధవని కాదునేను తెలిసిందా" అన్నయ్యకు నిజంగా కోపం వచ్చింది. లెంపలు వాయించుకున్నంత పని చేసాను. అప్పుడు ఊరుకున్నారు. మా ఆవిడకి కూడా కోపం వచ్చింది, అయినా యీ సారికి ఏమీ అనకుండా వదిలేస్తున్నానన్నది.

ఆఫీసుకు వెడితే అంతా నావైపు అదోలా చూస్తున్నారు. ఉత్త అమాయకుడిలా ఉన్న యీ పురుగు యింతపైకి వచ్చేసాడేమిటిరా అని తెల్లబోతున్నారు. నాకు వినిపించేలాగ చాలాసార్లు "వాడుమస్కా కొడతాడుగా, అందుకే పైకివస్తున్నాడు" "వాడు తైరుకొట్టి పట్టు మరెవ్వరూ కొట్టలేరనుకో" – "చేతులు నలుపుకుంటూ, వంగనాచిలాగ" – "యింటికి కూరలు తీసుకొచ్చి, అడ్డమైన చాకిరీచేసీ, బూట్లుతుడిచీ" "ఛీ, అటువంటి పనులు మనం చెయ్యనూ అక్కర్లేదు, మనకి ప్రమోషనూ వద్దు" – "వాణ్ణే పెళ్ళాం కూడా లెక్క చెయ్యదనుకుంట."

ఇవన్నీ నేను వినికూడా, వినకట్లు, వాళ్ళందరి తోనూ సత్సంబంధంగా నా పద్ధతి మార్చుకోకుండానే ఉన్నాను.

ఆ మధ్య నాన్నకి జబ్బుగా ఉందంటే వెళ్ళాను. ఆయనకి గుండె జబ్బు, కొంచెం తగ్గగానే నన్ను మంచం దగ్గరకు పిలిచి అన్నాడు.

"నువ్వొక్కడివే ప్రయోజకుడివనుకున్నాను గాని, నువ్వే మొండివాడవురా అన్నా నీకు భయమూ, భక్తీ ఉన్నాయ్ అట్లాగే జాగ్రత్తగా ఉంటే ఇంకా వృద్ధిలోకి వస్తావు వాడూ అన్నాడు. బాగా చదివి ఉద్ధరిస్తాడనుకున్నాను. అది పోయేది. ఆ పెద్దవాడికి వినయమేది? ప్రతివాడినీ పట్టుకుని నువ్వెంతంటే నువ్వెంత అంటే ఊరుకుంటారా? అందుకే లెక్కలమ్ముకున్నప్పుడు ఎంత జాగ్రత్తగా, భయం, భక్తితో ఉండాలి?"

ఇవి అయన అంటూంటే అన్నయ్య



దూరంగానున్నా విన్నాడు. నావైపూ, నాన్న వైపూ ఆదో రకంగా చూశాడు.

శాస్త్రి డబ్బు సర్దుబాటుచేసి వచ్చేసాను అవసరమైన ఆఫీసు పనులుంటే. ఇంటికి వచ్చిన తర్వాత మా ఆవిడ మరీమరీ మెచ్చుకుంది నన్నూ నా పెద్దమనిషి తరహా చూసి.

"మీ వాళ్ళల్లో ఎవ్వరిలోనూ లేని పెద్దమనిషి తరహా ఉందండీ మీలో మీ మీద మరీ మరీ..." శాస్త్రి సిగ్గుపడింది చెప్పటానికి.

మా ఆవిడా నేనూ ఎప్పుడూ ఘర్షణ పడలేదు. కనీసం ముఖమన్నా ముడుచుకోలేదు.

కంపెనీ పని బాగా పెరిగింది. నాకూ బాధ్యత పెరిగింది. ముఖ్యమైన విషయాలేవీ నన్ను దాటిపోవటంలేదు. నా కన్నా ఆరేళ్ళ ముందు నుంచీ స్టెనోగా పనిచేస్తున్న సుధాకర్ నేను చేరినప్పటి నుంచీ నన్ను ఏదో రకంగా ఎగతాళిచేస్తూనే ఉన్నాడు. నా కుటుంబ విషయాలన్నీ శ్రద్ధగా సేకరించి నేనెందుకూ పనికిరాని అసమర్థుడనని ఎకౌంటెంట్ అప్పారావుకూ, టైపిస్టు శాస్త్రికీ, ఇంజనీర్ దేశికాచారికీ యింకా మిగతా వాళ్ళకి చెబుతూ వచ్చాడు.

ఊరునుంచి వచ్చిన తర్వాత పనియింకా ఎక్కువ కావటంవల్ల చాలా చీకటి పడేదాకా ఉండిపోవలసి వస్తోంది. ఓ శనివారం సాయంత్రం ఇన్‌కమ్‌టాక్స్ లెక్కలు అటూ ఇటూ సర్దుబాటు చేస్తుంటే సుధాకర్ తలుపు తోసుకుని లోపలికి వచ్చేశాడు. అసలు ఆ గదిలోకి గంగాధరరావుగారూ, రెడ్డిగారూ, తప్ప ఇంకెవ్వరూ రారు.

అటూ యిటూ చూస్తూ లోపలకు వచ్చాడు సుధాకర్ సన్నగా వ్యంగ్యంగా నవ్వుతూ.

"మీరు ఎంత బిజీగా ఉన్నారంటే మిమ్మల్ని కలుసుకోవటమే కష్టంగా ఉంది."

"నేను బిజీగా ఉన్నమాట నిజమే. చూస్తున్నారుగా?"

"అందుకే అంటున్నానుమరి"

"చూస్తూ చూస్తూ ఉండగనే మీరు చాల పైకి వెళ్ళిపోయారు"

నేను పుస్తకాలు, కాగితాలూ సర్ది బయట హాలులోకి వచ్చాను, ఆ గదిలో మరోకళ్ళతో ఉండటం ఇష్టంలేక.

"చెప్పండి; యింకేమిటి సంగతులు"

"ఈ కంపెనీలో చేరేటప్పుడు మీరుగూడా అనుకునీ ఉండరు"

"మీరు చెప్పేది దేన్ని గురించి యింతకీ?"

"మిమ్మల్ని గూర్చి, మీ పలుకుబడిని గూర్చినూ"

"నన్ను గూర్చి మీరు అనుకున్నంత ఏముందని"

"ఈనాడు యీ కంపెనీలో మిమ్మల్ని సలహా పొందకుండా ఏ పనీ జరగదు. ఇంక యిన్‌కమ్ టాక్స్ లెక్కలంటారా, దాంట్లో మీకు మీరే సాటి"

"ఏదో నేర్చుకుంటున్నాను. వారు ఎట్లా చెయ్యమంటే ఆ విధంగా చెయ్యటమేగాని, అందులో మన ప్రజ్ఞ ఏముందని?"

"మీరు యింతపని చేస్తున్నప్పుడు నిజానికి మీకు వాటా యివ్వచ్చు వాళ్ళు"

"ఏమో"

"ఇప్పుడైతే మేనేజిమెంటుతో కలిసిపోయారుగాని మొదట్లో మీరూ మాలాగే..."

"ఇప్పుడూ మీలాగే"

"మాకు ఎంత తెలియకపోయినా... తలకాయలు మార్చటం రాకపోయినా..." సుధాకర్ గబుక్కున వెళ్ళిపోయాడు అక్కడనుంచి.

సుధాకర్ రంగారావుకన్నా తెలివైనవాడేమీ కాదు. మా అన్నయ్య వాళ్ళందరికన్నా తెలివైనవాడు. అయినా గొర్రెతోకల్లాగ వాళ్ళ జీతాలకి ఎదుగూబొదుగూ లేదు. దేశికాచారికన్నా చాలా తెలివైన యింజనీర్లు దేశికాచారిని చూసి అసూయ పడుతూనే ఉన్నారు.

ఒకరకంగాచూస్తే సుమతీ శతకంలో పద్యంలాగ బతకటం మహా తేలికగా కనిపిస్తోంది. "ఎప్పటికెయ్యది ప్రస్తుత మప్పటికామాటలాడి, అన్యుల మనముల్ నొప్పింపక తానొవ్వక తప్పించుక తిరుగువాడు ధన్యుడు..."

నిజంగా అందులోని సత్యాన్ని తెలుసుకుని తలపొగరుతనం మానేవవాళ్ళు బాగుపడి తీరు



తారు. "నేను...నాలాంటివాణ్ణి నేను మళ్ళెంత, ఏ బతుకెంత" అన్న వాళ్ళు వీధి వీధి వేరు సెనక్కాయలు అమ్ముకుని తిరుగుతున్నారు.

భయం నిజంగా ఎంత భయం లేనిది! భయం ఉన్నవాళ్ళు ప్రపంచంలో దేన్నిగూర్చి భయపడనక్కర్లేదు. భయమే వాళ్ళయితే వాళ్ళకింక ఏం భయం?

నా బోటి వాళ్ళకి భయం కవచం లాంటిది. దీనికి పెట్టుబడి లేదు. జీవితంలో అనుక్షణం లాభమే. భయపడిన వాడిని లోకం నమ్ముతుంది. భార్య గౌరవిస్తుంది. భయపడిన వాడి జోలికి ఎవ్వరూ రారు. వాడు హాయిగా బతికెయ్యొచ్చును!

ఈ సంగతి తెలుసుకోలేక అవస్థపడుతున్నారు వాళ్ళింకా. ఈ సుధాకర్, శాస్త్రి, అప్పారావూ ఇక్కడ మానేస్తే మరోచోట ఉద్యోగం దొరకటానికి చాలా రోజులు పడుతుంది. ఈ లోగా తల పొగరు కొంత కరుగుతుంది. భయం తప్పనిసరిగా ఆవహిస్తుంది. అప్పుడు వీళ్ళేమిటి, వీళ్ళ తలలో జేజమ్మలు కూడా లొంగితీరతారు. సాధారణంగా లోకంలో ఎవరూ లొంగరు. ఎవ్వరికీ లొంగాలనిఉండదు

పోతాయి, పరిస్థితులు మనుష్యుల్ని వంచివారే స్తాయి. అప్పుడు మనం వంగటం, వంగక పోవటం అంటూ ఉండదు.

కాని నా తోటివాళ్ళు యీ పరిశోధనకు తల ఒగ్గకుండా మొదట్లోనే వంగిపోతారు, భయంతో నేస్తం కడతారు. దానితోనే కలిసిబతుకుతారు, ఈ బతుకుకంటే చావునయం అనిచెప్పే వాళ్ళు ఉన్నారు, వాళ్ళుచెప్పేది నిజమోకాదో ఆలోచించి బాధలుపడేకన్నా భయాన్ని నమ్ముకుని, జీవితం అంటే యిదేననుకుని హాయిగా బతికెయ్యడం మంచిదనిపిస్తోంది! సంఘర్షణ పడి ఏమిటావుకోవాలి?

సుధాకర్ నాతో ఘర్షణపడ్డాడని చూచాయగా తెలిసింది గంగాధరరావుగారికి. మర్నాడు సుధాకర్ని గంగాధరరావుగారు పిలిచి ఉద్యోగం తీసేసినంత పనిచేశారు. సాయంత్రానికల్లా హెడ్ గుమస్తా శాస్త్రీ, అకౌంటెంట్ అప్పారావూ సుధాకర్ కలుసుకున్నారు. ఏదో గుసగుసలాడారు కూడాను.

ఇంజనీరు దేశికాచారి నన్ను పిలిచి ఏవో లెక్కలు సరిచూడమని యిచ్చాడు. వాట్లని ఆయనకు కావలసినట్టుగా సరిచేసి యిచ్చాను. ఆయన సంతోషించి కవరొకటి యిచ్చాడు. అది విప్పతీసి చూస్తే దాంట్లో అయిదు వందల రూపాయల నోట్లు ఉన్నాయి. అప్పటి నుంచీ దేశికాచారికి నేను కావలసినవాడనయ్యాను.

ఆ సంవత్సరమే దేశికాచారి కంపెనీలో ఉద్యోగం మానేసి సొంతంగా కాంట్రాక్టులు చేయటం మొదలెట్టాడు. నన్ను పార్ట్నర్గా తీసుకున్నాడు. మొదట్లో కొంచెం సంకోచించినా ఒప్పుకోవడమే లాభదాయకంగా కనిపించింది.

కాని గంగాధరరావుగారితో పూర్తిగా తెగతెంపులు చేసుకోవడం యిష్టంలేదునాకు. ఆయనకంతకంటే యిష్టంలేదు. అందువల్ల ఆయన పిలిచి యిలా అన్నారు

"రామారావ్. నువ్వువెళ్ళిపోతానంటే నేను కాదనను లే"

"అంతా తమరిదయ"

"ఇన్కమ్టాక్స్ లెక్కలూ అవీ నువ్వే చూస్తున్నావుగనక..."

"నేను సరే..!"

"ఇక ముందుకూడా..."

"తమరు చెబితే కాదంటానా!"

"వృద్ధిలోకి వస్తావోయ్ రామారావ్. నీలాటి ధైర్యం శక్తి ఉన్నవాళ్ళు వ్యాపారానికి పనికొస్తారు. సుధాకర్ నీకంటె ముందు కంపెనీలో చేరాడుమరి? ఏం ప్రయోజనం? తన ప్రాణంలా వళ్ళు పొగరెక్కి తనభవిష్యత్తుని పాడుచేసుకుంటున్నారు. ప్రతి వాడికీ తలకుమించిన అభిమానం. చెప్పినమాట వినరు, చెడిపోతారు."

"అవును లెండి"

ఇంటికి వచ్చేసరికి మా ఆవిడ నాకు కిరీటం పెట్టినంతపని చేసింది.

కొత్త కంపెనీలో పని బాగానే జరుగుతోంది. దేశికాచారి ఇంజనీరు కంట్రాక్టరూను. ఇంక కావలసిన దేముంది? నేను లెక్కలు సరిచేయటానికి ఉండనే ఉన్నాను. ఏడాది తిరిగేసరికి నేనొక చోటా మోటా క్యాపిటలిస్టునై, అనుకున్నాను.

నాలుగేళ్ళకితం నేను ఏమిటి? ఒక పనికి మాలిన, పేరెనిన పురుగుని. ఇంటా బయటా చవటగా చెలామణీఅయినవాణ్ణి. ఒట్టి చవలాయి వెధవననీ, పనికిరాని వెర్రికుంకననీ నా మిత్రుల అభిప్రాయం. సుబ్బావధానీ, రంగారావూ, మా పెద్దరు అన్నయ్యా నన్ను ఒక కీటకంగా తీసిపారేసేరు. చేతనైతే వాళ్ళ చేతుల్లో ప్రభుత్వం ఉంటే (పంచభూతాల దయవల్ల లేదనుకోండి!) నాకు ఉన్న ప్రాథమిక హక్కుల్ని అమాంతం రద్దుచేసివుండేవాళ్ళు. అది చెయ్యలేకపోయినా ఆ ముద్ర నా మీద వేసేసారు నేను కూడులేక, అంటే ఉద్యోగం లేక ఊరూరా తిరిగి చావోక తప్పదని తీర్మానించారు. వాళ్ళమాటవినేటంటే నాకు నేను సమాధి అయిపోవలసింది ఎప్పుడో.

ఒకరోజున రంగారావు దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది యింటికి వచ్చే సరికి, ఆ ఉత్తరంలో యిట్లా ఉంది:

"ఒరేయ్ రాముడూ,

నిన్ను చూసి కళ్ళాలో పెద్దవాళ్ళ తెలియటం

లేదు. రెండింట్లో ఏది చేసినా నీకేం కొంత మనుగుడుంటది! నీకేం రోగం! నువ్వు హాయిగానే ఉంటావు. మా అందరి ఆయుర్దాయం పోసుకుని.

నాకూ, మువ్వాడానికీ, (మీ అన్నయ్యకు కూడా) అర్థం కావటం లేదు, నీకోటి వెన్నెముక లేని వెర్రి వెధవలు ఎట్లా పైకి వెళుతున్నారో! నీకింత అద్భుతంగా ఈ ఉత్తరం రాస్తున్న కారణం నీదగ్గరనుంచి మాకు ఏమీ సహాయం అక్కర్లేదు గనక. నీలాగా నానా పనులూ చేసి, ఆత్మాభిమానం చంపుకుని యిల్లుకట్టి, పెళ్ళానికి నగలు చేయించి ఏం దాచుకోవాలి గనక!

అవన్నీ నీకు వదిలేస్తున్నాం. మేం యిట్లాగే అన్నిటినీ ధిక్కరించి యిట్లాగే బ్రతుకుతాం. చస్తాం. నీ దయా దాక్షిణ్యాలు మాకక్కర్లేదు.

ఈ ఉత్తరానికి సమాధానం కూడా అక్కర్లేదు తెలిసిందా!

"రంగారావు"

ఈ ఉత్తరం మా ఆవిడకు చూపించాను.

"నేను అంతభయస్థుడినేంటావ చెప్పు!"

"మీరా! భయస్థులా! ఎవడాకూతకూసేది! మీ అంత సమర్థులు ఎవరున్నారని! కూసే వాళ్ళు అట్లాకూస్తూనే ఉంటారు."

మీకేం! నాకేం!

ఆరాత్రికి కళ్ళుమూసుకునిపడుకున్నతర్వాత నిద్రపోతుండగా ఆలోచించాను. జీవితంలో మొట్టమొదటసారిగా — "అంతకీ నేనెవరిని" అని!

★

